క్లుప్తంగా

గురుకుల ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

చిలకలూరిపేట: మండలంలోని రాజాపేటలో ఉన్న ఏపీ గురుకుల విద్యాలయంలో ఐదో తరగతిలో 80 సీట్లతో పాటు 6,7,8 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ ఎన్. సుబ్రమణ్యం తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ నెల 31తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 25వ తేదీన జిల్లా కేంద్రంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. వివరాలకు ఫోన్ నంబర్లు 9391005515, 9391005813 లకు సంప్రదించాలన్నారు.

ఘనంగా శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

శావల్యాపురం: మండలంలోని వేల్పూరు గ్రామంలో వేంచేసియున్న భూసమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి 10వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం రెండవరోజు స్వామి సన్నిధిలో పండితులు పరుచూరి హనుమంతాచార్యులు, రామకృష్ణమాచార్యులు, సాయి తదితరులు సారథ్యంలో స్వామివారికి ధ్వజారోహణ, పంచమృత అభిషేకాలు, విశేష పూజలు వేదమంత్రాల నడుమ వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి మూల విరాట్ విగ్రహాన్ని పూలదండలు నూతన వస్త్రాలతో అలంకరణ చేశారు. బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామి వారిని ఆలయ ధర్మకర్త ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తనయుడు బొల్లా గిరిబాబు, కుటుంబ సభ్యులు దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సాయంత్రం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను గరుడ వాహనంలో మేళతాళాల నడుమ ఘనంగా ఊరేగించినట్లు ఆలయ పూజారి డి.వి.మారుతీరామచార్యులు తెలిపారు.

క్యారమ్స్ పోటీలకు ఏఎంజీ విద్యార్థులు



చాట్ల సన్నిడియోల్ ,డొక్కా బాలరాజు

చిలకలూరిపేట: జాతీయ సబ్ జూనియర్ క్యారమ్స్ చాంపియన్‌షిప్ పోటీలకు ఏఎంజీ హైస్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు చాట్ల సన్నిడియోల్, డొక్కా బాలరాజు ఎంపికైనట్లు స్కూల్ హెచ్‌ఎం ఎం.కృపాదానం తెలిపారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీలలో విశేష ప్రతిభ కనబరచటం ద్వారా ఈ విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే జాతీయ సబ్ జూనియర్ క్యారమ్స్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ విద్యార్థులకు ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ మహంతి, ఏపీ స్టేట్ క్యారమ్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ షేక్ అబ్దుల్ జలీల్, సెలక్షన్ కమిటీ చైర్మన్ పాలమణి శ్రీనివాసరావు తదితరులు అభినందనలు తెలిపారు.

జాతీయ జూనియర్ సెపక్‌తక్రా పోటీలకు ఎంపిక



నరసరావుపేట రూరల్: జేఎన్‌టీయూఎన్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి ఎస్.మణికంఠ జాతీయ స్థాయి జూనియర్ సెపక్ తక్రార పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జీపీ రాజు తెలిపారు. ఈనెల 26వ తేదీ నుంచి కర్ణాటక రాష్ట్రంలోని దావణగెరెలో నిర్వహిస్తున్న 27వ ఆల్ ఇండియా జూనియర్ నేషనల్ సెపక్‌తక్రా మెన్ చాంపియన్ సిప్–24 పోటీలకు మణికంఠ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. మణికంఠను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.హెచ్.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వైఎస్ కిశోర్‌బాబు, వివిధ విభాగ అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

ఘనంగా కల్యాణ వేడుకలు



శావల్యాపురం: మండలంలోని వేల్పూరు గ్రామంలో వేంచేసియున్న వీరబ్రహ్మేంద్ర విజ్ఞాన సేవాశ్రమంలో వార్షిక సప్తాహంలలో భాగంగా వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందమాంబ కల్యాణ వేడుకలు సోమవారంతో ముగిసినట్లు వీరబ్రహ్మేంద్ర విజ్ఞాన ఆశ్రమ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది యలవర్తి శ్రీనివాసరావు తెలిపారు. వేదపండితులు పుసపాటి నాగేశ్వరరావు, వీరభద్రచారి వేదపండితులు వేదమంత్రాలు నడుమ వైభవంగా స్వామి కల్యాణ వేడుకలతో పాటు విశేష పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేసు మల్లిఖార్జునరావు, సత్యనారాయణ, తెలంగాణ భక్తులు పాల్గొన్నారు.

వినుకొండ వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగం ఇదే..

నరసరావుపేట: ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వినుకొండ నియోజకవర్గంలోని పలు మండలాలకు పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు..

ఈపూరు మండలం..
మహిళా విభాగ అధ్యక్షురాలిగా బిక్కిసం శివ పార్వతి, రైతు విభాగ అధ్యక్షులుగా గోపు వీరయ్య, బీసీసెల్ అధ్యక్షులుగా కొండవర్జు గోవిందరాజులు, ఎస్‌సీసెల్ అధ్యక్షులుగా గుడ్డాటి చిన నాసరయ్య, ఎస్‌టీ సెల్ అధ్యక్షులుగా వడితే వాసునాయక్, మైనార్టీసెల్ అధ్యక్షులుగా షేక్ ఖాసీం, విద్యార్థి విభాగ అధ్యక్షులుగా వినుకొండ వెంకటేష్ బాబు, చేనేత విభాగ అధ్యక్షులుగా దండే కోటి, పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షులుగా చిందుకూరి కోటేశ్వరరావు, వైఎస్ఆర్‌టీయూసీ అధ్యక్షులుగా తుర్లపాటి చౌదరయ్య, వైఎస్ఆర్ సేవాదళ్ అధ్యక్షులుగా యెండ్లూరి రామారావు, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులుగా మందపాటి రామారావు, వాణిజ్య విభాగ అధ్యక్షులుగా మడాల నరేష్, క్రిస్టియన్ మైనార్టీసెల్ అధ్యక్షులుగా వంగల ఇజ్రాయేలు నియమితులయ్యారు.

నూజెండ్ల మండలం..
మహిళా విభాగ అధ్యక్షురాలిగా కె.సంధ్యారాణి, రైతు విభాగ అధ్యక్షులుగా సత్తారు రమణారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులుగా కొండమేడి రమేష్, ఎస్‌సీ సెల్ అధ్యక్షులుగా పల్లెసీమల కిషోర్, ఎస్‌టీ సెల్ అధ్యక్షులుగా అంగటి ధర్మారావు, మైనార్టీసెల్ అధ్యక్షులుగా డి.ఆంజనేయులు, విద్యార్థి విభాగ అధ్యక్షులుగా పి.లోకేష్‌రెడ్డి, చేనేత వింగ్ అధ్యక్షులుగా కొండపల్లి బాలు, పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షులుగా గోగులమూడి పున్నయ్య, వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షులుగా ఈపూరి శివారెడ్డి, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులుగా ఫణిదెపు వెంకటేశ్వర్లు, వాణిజ్య విభాగ అధ్యక్షులుగా సత్యం, క్రిస్టియన్ మైనార్టీసెల్ అధ్యక్షులుగా పి.ఏసు నియమితులయ్యారు.

శావల్యాపురం మండలం..
మహిళా విభాగ అధ్యక్షురాలిగా పోట్లూరి చంద్రమ్మ, రైతు విభాగ అధ్యక్షులుగా ముంద్రు జీవీప్రసాదు, బీసీ సెల్ అధ్యక్షులుగా స్వర్ణాల వెంకటరావు, ఎస్‌సీ సెల్ అధ్యక్షులుగా ముట్లూరి సత్యం, ఎస్‌టీ సెల్ అధ్యక్షులుగా మొగిలి వెంకటరావు, మైనార్టీసెల్ అధ్యక్షులుగా షేక్ మదార్,



విద్యార్థి విభాగ అధ్యక్షులుగా పుసులూరి మాణిక్యం, పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షులుగా పూరేటి నాగేశ్వరరావు, వైఎస్సార్ టీయూసీ అధ్యక్షులుగా అల్లపటి శివ, వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షులుగా గోనుగుంట్ల నారాయణ, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులుగా ముంద్రు రవి, వాణిజ్య విభాగ అధ్యక్షులుగా తెలికపల్లి వెంకటేశ్వర్లు, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ధారా మోషే నియమితులయ్యారు.

వినుకొండ మండలం...
మహిళా విభాగ అధ్యక్షురాలిగా బెజ్జం సుకన్య, రైతు విభాగ అధ్యక్షులుగా నంబుల ఆదినారాయణ, బీసీ సెల్ అధ్యక్షులుగా బత్తుల శ్రీకాంత్, ఎస్‌సీ సెల్ అధ్యక్షులుగా అమృతపూడి రత్నబాబు, ఎస్‌టీ సెల్ అధ్యక్షులుగా ముడావత్ తాసిల్ నాయక్, మైనార్టీసెల్ అధ్యక్షులు షేక్ సైదా, విద్యార్థి విభాగ అధ్యక్షులుగా భవనం సునీల్‌రెడ్డి, పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షులుగా బొబ్బా కోటిరెడ్డి, వైఎస్సార్ టీయూసీ అధ్యక్షులుగా తోట శ్రీనివాసరావు, వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షులుగా చింతా నాగిరెడ్డి, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులుగా దావులూరి శ్రీనివాసరావు, వాణిజ్య విభాగ అధ్యక్షులుగా దివ్వెల పుల్లారావు, క్రిస్టియన్ మైనార్టీసెల్ అధ్యక్షులుగా అంకమ వెంకటేశ్వర్లు నియమితులయ్యారు.

వినుకొండ మున్సిపల్ పరిధిలో...
మహిళా విభాగ అధ్యక్షులుగా చింతలపూడి దుర్గ, రైతు విభాగం అధ్యక్షులుగా గాలం పెదబ్రహ్మం, బీసీ సెల్ అధ్యక్షులుగా చల్లా వెంకటకొండలు, ఎస్‌సీ సెల్ అధ్యక్షులుగా రెడ్డిబోయిన ప్రవీణ్‌కుమార్, ఎస్‌టీ సెల్ అధ్యక్షులుగా మాటా సత్యం, మైనార్టీసెల్ అధ్యక్షులుగా షేక్ అబ్దుల్ అమీర్, విద్యార్థి విభాగ అధ్యక్షులుగా పూనూరి జోయల్ ప్రణీత్, చేనేత వింగ్ అధ్యక్షులుగా పూజల రంగారావు, వైఎస్సార్ టీయూసీ అధ్యక్షులుగా గంటా సుభాని, వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షులుగా షేక్ బాదుల్లా, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులుగా షేక్ మస్తాన్ వలి, వాణిజ్య విభాగ అధ్యక్షులుగా చందోలు నాగాంజి, క్రిస్టియన్ మైనార్టీసెల్ అధ్యక్షులుగా ప్రేమ్‌నాథ్ ప్రకాష్ నియమితులయ్యారు.

బొల్లాపల్లి మండలం..
మహిళా విభాగ అధ్యక్షులుగా రత్లావత్ దేవిలి భాయి, రైతు విభాగ అధ్యక్షులుగా ముంద్రు వెంకటేశ్వర్లు, బీసీ సెల్ అధ్యక్షులుగా అడకా లింగరాజు, ఎస్‌సీ సెల్ అధ్యక్షులుగా పత్రా మరియదాసు, ఎస్‌టీ సెల్ అధ్యక్షులుగా వంకుడావత్ బాస్కర నాయక్, మైనార్టీసెల్ అధ్యక్షులుగా ఇట్లపురం సుభాని, పంచాయతీ రాజ్ విభాగ అధ్యక్షులుగా పిపాల సాయిబాబు, వైఎస్సార్ టీయూసీ అధ్యక్షులుగా యెనుము సూర్యనారాయణ, వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షులుగా బారెడ్డి లింగారెడ్డి, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులుగా దొరొడ్ల పోలు, వాణిజ్య విభాగ అధ్యక్షులుగా కలువల జానకి రామయ్య, క్రిస్టియన్ మైనార్టీసెల్ అధ్యక్షులుగా కంభంపాటి శామ్యూల్ నియమితులయ్యారు.

వైఎస్సార్ సీపీలో 41 కుటుంబాలు చేరిక



కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే. అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట: ఎస్ఆర్‌కేటీ కాలనీలో చేసిన అభివృద్ధి చూసి టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో 41 కుటుంబాలు చేరాయని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాత్రి పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరిన వారికి కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేటరోడ్డులోని ఎస్ఆర్‌కేటీ కాలనీలో 16 లైన్లు ఉండగా 12 లైన్లు వరకు సీసీరోడ్లు వేశామన్నారు. దీంతో పాటు మరో 13లైన్లకు జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ తాగునీటి కుళాయి అందజేశామన్నారు. భవిష్యత్‌లో పార్టీ అండగా నిలబడి మరింతగా ఆ ప్రాంత వాసుల అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు మారూరి శివారెడ్డి, శంకర్, బాషా, శివ పాల్గొన్నారు.

సమస్యాత్మకం కాకూడదనీ...



గురప్పనాయుడిపాలెం గ్రామంలో వీధువెంట పోలీసు కవాతు చేస్తున్న సీఐ, ఎస్సై

వినుకొండ(నూజెండ్ల): ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సమస్యాత్మక గ్రామాల్లో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిస్తున్నట్లు రూరల్ సి.ఐ సుధాకర్ అన్నారు. నూజెండ్ల మండలం గురప్పనాయుడిపాలెం, టి.అన్నారం గ్రామాల్లో సోమవారం పోలీసు బలగాలతో వీధుల వెంట కవాతు నిర్వహించారు.అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తుచర్యల్లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎస్సై లక్ష్మీ నారాయణ రెడ్డిలతోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు అడిగే హక్కు వైఎస్సార్ సీపీకే ఉంది

- ఇచ్చిన హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి
- 600 హామీలిచ్చి.. మాటతప్పినవాడు చంద్రబాబు
- మరోసారి ప్రజల్ని మోసగించేందుకు టీడీపీ యత్నం
- మరో దఫా వైఎస్సార్ సీపీ విజయంతో సంక్షేమం, అభివృద్ధి రెట్టింపు చేస్తాం



పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న కావటి

నాదెండ్ల: ఇచ్చిన హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అని, ఓటు అడిగే హక్కు ఒక్క వైఎస్సార్ సీపీకే ఉన్నదని చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్‌నాయుడు చెప్పారు. మండలంలోని గొరిజవోలు గ్రామంలో మాజీ ఎంపీపీ కంజుల వీరారెడ్డి నివాసంలో వైఎస్సార్ సీపీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మనోహర్ నాయుడు మాట్లాడుతూ, గత ఎన్నికలకు ముందు మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చామని, గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు 600 హామీలిచ్చి కొన్నిటిని కూడా నెరవేర్చకుండా ఓటు అడిగేందుకు ఏం ముఖం పెట్టుకుని వస్తారో వారిని నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు.

గ్రామంలో 58 నెలల పాలనలో రూ.16.5 కోట్లు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ లబ్ధి చేకూరిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ గ్రామంలో 432 ఓట్లు మెజార్టీ సాధించామని, రానున్న ఎన్నికల్లో రెట్టింపు మెజార్టీతో పార్టీని మరోమారు గెలిపించాలన్నారు. తనతో పాటూ ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌ను మంచి మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం నాదెండ్ల సొసైటీ చైర్మన్ కురుకుంట్ల వెంకటరెడ్డి నివాసంలో తేనీటి విందులో పాల్గొన్నారు. అంకమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో చిలకలూరిపేట మార్కెట్ యార్డు చైర్మన్ గొంటు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ కంజుల వీరారెడ్డి, గణపవరం సొసైటీ చైర్మన్ మంగు ఏడుకొండలు, నాదెండ్ల మండల జేసీఎస్ కన్వీనర్ అల్లడి రవి కుమార్, నాయకులు గుంజి శ్రీనివాసరావు, గద్దె కోటయ్య, బత్తుల సీతారామిరెడ్డి, పత్తి వెంకట్, గొర్రెపాటి గృహలక్ష్మి, బసివిరెడ్డి, రాఘవరెడ్డి, అనిల్, అంజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, షేక్ మూసా, షేక్ జానీబాషా, జాజుల పున్నారెడ్డి, ఈపూరి రాజశేఖర్‌రెడ్డి, చిన్నపరెడ్డి కోటిరెడ్డి, ఓగిరాల వెంకటరావు, కోయలమూడి సాంబశివరావు, జెట్టి బొల్లయ్య, తిరుమలరెడ్డి లూర్దురెడ్డి, ఏసురత్నం పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి మరోమారు పట్టం కడదాం..
యడ్లపాడు: రాష్ట్రంలో గత ఐదేళ్లుగా సాగిన సంక్షేమ పాలనకు మరోసారి పట్టం కడదామని చిలకలూరిపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు పిలుపునిచ్చారు. యడ్లపాడు మండలం జాలాది గ్రామంలో సోమవారం రాత్రి ఆయన పర్యటించారు. పార్టీ మండల అధ్యక్షులు ఘంటా శంకర్ నివాసంలో ముఖ్య నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి, నెలకొన్న సమస్యలపై చర్చించారు. దేశంలో ఎక్కడా లేని వాలంటీర్ వ్యవస్థ రూపకల్పన మనరాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూపొందించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటి ముంగిటకు చేర్చారన్న మనోహర్ నాయుడు చెప్పారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఘంటా శంకర్, జేసీఎం కన్వీనర్ రాచమంటి చింతారావు, ఎంపీటీసీ రత్నకుమారి, ఘంటా రాము, చంద్రశేఖర్, జరుగుల శేషగిరిరావు, ఉర్లగుంట శ్రీనివాసరావు, కర్రా పెదరాజారావు, కొండెటి అంకయ్య, ఎంపీ బాలచంద్రారెడ్డి, వి.శ్రీనివాసనాయక్, వలేటి ఉదయ్‌కిరణ్, పందుల బుల్లెబ్బాయి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ ప్రభుత్వానికి మళ్లీ పట్టం కట్టండి

- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు
- వినుకొండ ఇందిరానగర్‌లో మూడోరోజు ఎన్నికల ప్రచారం



ప్రచారంలో హారతుల్చి స్వాగతం పలుకున్న ప్రజలు. మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లాబ్రహ్మనాయుడు (ఇన్‌సెట్‌లో)

వినుకొండ(నూజెండ్ల): వినుకొండ అభివృద్ధిని చూసి ప్రజలు వైఎస్సార్ సీపీని ఆదరించాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు పట్టణంలోని 3వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకు వార్డు ప్రజలు అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ బెంగళూరు వంటి మహా నగరాల్లో తాగునీటి సమస్య తలెత్తి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వినుకొండ ప్రజలకు మాత్రం మండు వేసవిలో కూడా తాగునీటి ఎద్దడి లేకుండా సమస్యను పరిష్కరించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి సహాయ సహకారాలతో వినుకొండ పట్టణాన్ని ఎలా అభివృద్ధి చేశామో ప్రజలు గమనించాలన్నారు. వినుకొండ పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారంతో పాటు వంద పడకల ఆసుపత్రి, మున్సిపాలిటీ స్టేడియం, వినుకొండ రామలింగేశ్వర స్వామి ఘాట్‌రోడ్డు నిర్మాణంతో పాటు గ్రామ సచివాలయాలు, అర్బన్‌హెల్త్ సెంటర్‌లు, ట్రామాకేర్ సెంటర్, పాఠశాలల అదనపు తరగతి గదుల నిర్మాణంతో పాటు అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను ఆదరించండి
తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తే ప్రజల ఆస్తులకు కూడా రక్షణ లేకుండా పోతోందని, గతంలో టీడీపీ నాయకులు ఒక గ్యాంగ్‌గా ఏర్పడి ఏబీఎం ఆస్తులు, ముస్లిం మైనార్టీ సోదరుల ఆస్తులు, సామాన్య ప్రజలను బెదిరించి ఆస్తులను కబ్జా చేశారని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడంతో పాటు ఎలాంటి భయంలేకుండా వ్యాపారాలు చేసుకునేందుకు సహకరించామని,ముఖ్యమంత్రికి వస్తున్న ప్రజాదరణ చూసి ఒంటరిగా గెలిచే సత్తాలేక చంద్రబాబు, జనసేన, బీజేపీ, సీపీఐ, సీపీఎం, ఎమ్మార్పీస్,లోక్‌సత్తా వంటి పార్టీలతో అనైతిక పొత్తు పెట్టుకొని రాష్ట్ర ప్రజలను మోసగించేందుకు సిద్ధమయ్యారని, ఎవరు ఎన్ని కూటములు వచ్చినా విజయం మాదే అని అన్నారు. వినుకొండలో మరోసారి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధిని చూసి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరుల పాల్గొన్నారు.

అక్రమ మద్యం కేసులో నిందితుడి అరెస్ట్

నరసరావుపేట టౌన్: అక్రమ మద్యం కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ నయనతార సోమవారం తెలిపారు. నకరికల్లు మండలం కుంకలగుంట గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్నా సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. అక్కడ 10 బాటిళ్ల మద్యం కలిగి ఉన్న రవిప్రసాద్ రెడ్డిని అరెస్ట్ చేశామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ తెలిపారు.

సార్... మీ వెంటే మేమంతా..

ఎంపీ అభ్యర్థి డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్‌కి బీసీ నాయకుల సంఘీభావం



ఎంపీ అభ్యర్థి డాక్టర్ అనిల్‌ను కలిసిన బీసీ సంఘాల నాయకుల

నరసరావుపేట: వైఎస్సార్‌సీపీ నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి, మాజీమంత్రి పోలుబోయిన అనిల్‌కుమార్‌ను తన నివాసంలో సోమవారం పలువురు బీసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు సంఘీభావం తెలిపారు. మీ విజయానికి తమ సహకారం అందజేస్తామని ఆయనకు వారు హామీ ఇచ్చారు. కలిసిన వారిలో త్రికోటేశ్వరస్వామి కోటప్పకొండ దేవస్థానం పాలకమండలి సభ్యులు, ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు అట్లూరి బాల సుబ్రమణ్యం నాయీ, జిల్లా బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు విజయ్ జంగం, జిల్లా నాయీ బ్రాహ్మణ ఐక్య కార్యాచరణ కమిటీ అధ్యక్షులు పిల్లోట్ల శ్రీనివాసరావు, జిల్లా నాయి బ్రాహ్మణ ఐక్య కార్యాచరణ కమిటీ కార్యదర్శి పలకలూరు వెంకటేశ్వర్లు, జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షులు ఉప్పుటూరి శ్రీనివాసరావు ఉన్నారు.

వాహనం అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

నాదెండ్ల: ద్విచక్ర హనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న ఘటనలో యువకుడికి గాయాలైన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. గణపవరం గ్రామానికి చెందిన చేకూరి శ్రీనివాసరావు చిలకలూరిపేట నుండి రాత్రి 8 గంటల సమయంలో గణపవరం వస్తున్నాడు. ఈ క్రమంలో విష్ణుస్పన్ పైప్స్ వద్దకు వచ్చేసరికి వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొంది. దీంతో రోడ్డుపై పడి గాయాలపాలైన క్షతగాత్రుడిని 108 వాహనంలో చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు.

పాతూరులో బంగారం చోరీ

నరసరావుపేట టౌన్: స్థానిక పాతూరు విద్యుత్ కార్యాలయం వెనుక నివాసం ఉంటున్న కాసుల గురువేంద్రరావు ఆదివారం ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో గుంటూరులోని బంధువుల ఇంటికి వెళ్ళాడు. సోమవారం వచ్చి చూడగా ఇంటి తలుపులు పగలగొట్టి ఉండటం గమనించాడు. బీరువా తెరువబడి ఉంది. అందులో ఉండాల్సిన సుమారు 20 సవర్ల బంగారు ఆభరణాలు, నగదు కనిపించలేదు. సమాచారం అందుకున్న టూ టౌన్ సీఐ భాస్కర్, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. ఈ మేరకు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సేంద్రియ సాగుపై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

రొంపిచర్ల : మండలంలో నల్లగార్లపాడు గ్రామంలో సోమవారం బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కలిగించారు. గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కలిగించినట్లు బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు తెలిపారు. రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలు, వాటిలో సంభవించే చీడపీడలు, ప్రస్తుతం ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న పంటల కనీస మద్దతు ధర, సౌకర్యాలు తదితర వివరాలను వృత్తాకారం, రేఖాపటం, మొబిలిటీ మ్యాప్, సమస్యల చెట్టు, పంటల క్యాలెండర్, గ్రామపటం, మ్యాట్రిక్స్ ర్యాంకింగ్, జనాభా పిరమిడ్ రూపాలలో చిత్రించి రైతులకు వివరించారు. పంటల సాగులో వచ్చే చీడపీడలు నివారణకు, అధిక దిగుబడులు సాధించేందుకు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు పాటించాలన్నారు. అదే విధంగా రైతులు పంటల మార్పిడి పద్ధతులు పాటిస్తే పంట దిగుబడులు పెరిగి అధిక లాభాలు వస్తాయన్నారు. పంటల సాగులో వివిధ భాగస్వామ్య గ్రామీణ అంచనా పద్ధతులలో వివరించటం వలన రైతులను విశేషంగా ఆకట్టుకోవడం జరిగింది. కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నకరికల్లు: మండలంలోని దేచవరంలో ఆదర్శపాఠశాలలో ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్న ప్రిన్సిపల్ కె.వేళాంగిణి మేరీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ కోర్సులు ఉన్నట్లు పేర్కొన్నారు. ఒక్కో గ్రూపునకు 40 చొప్పున 160 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.150లు, బీసీ, ఓసీ విద్యార్థులు రూ.200లు ఫీజు చెల్లించాలని, మార్చి 28 నుంచి మే 22వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు ఏపీఎంస్, ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వివరాలకు ఆదర్శపాఠశాలలో సంప్రదించవచ్చన్నారు.

గణపవరంలో అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు

ఆలయ నిర్మాణానికి వైస్‌చైర్మన్ వలేటి భూదానం



భూమిపూజలో పాల్గొన్న వైస్‌చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, సేవాసంఘం సభ్యులు

నాదెండ్ల: గణపవరం అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుప్పగంజి వాగు పక్కనే ఉన్న లక్ష్మీగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక వాహనంపై ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం రాత్రికి ఐదు మండపాల పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. గురుస్వామి, సిద్దు హనుమంతరావు ఆధ్వర్యంలో అభిషేకాలు, పడిపూజ నిర్వహించగా, గురుస్వామి గుత్తా శివనాగేశ్వరరావు బృందం ఆధ్వర్యంలో భక్తి పాటలు ఆకట్టుకున్నాయి.

ఆలయ నిర్మాణానికి 25 సెంట్లు భూమి విరాళం...
గణపవరం నుండి నాదెండ్ల వెళ్లే డొంక రోడ్డులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో 25 సెంట్లు స్థలాన్ని ఆలయ నిర్మాణానికి మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు దానమిచ్చారు. ఆయన తాత కెల్లంపల్లి అప్పయ్య, హనుమాయమ్మ, వీరి కుమారుడు బదరీనారాయణ చౌదరి జ్ఞాపకార్థం మున్సిపల్ వైస్‌చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు రూ.1కోటి విలువైన స్థలాన్ని ఆలయ నిర్మాణానికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన తాత కెల్లంపల్లి అప్పయ్య నలభై ఏళ్ల క్రితం అయ్యప్పస్వామి మాల ధరించి చిలకలూరిపేట ప్రాంతంలోనే గురుస్వామిగా పేరొందారన్నారు. వారి జ్ఞాపకార్థం ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చే అయ్యప్పస్వామి జన్మదినం నాటికి రూ.2 కోట్లతో ఆలయం నిర్మించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్పసేవా సంఘం సభ్యులు తులం పూర్ణచంద్రరావు, మండలనేని వెంకటేశ్వరరావు, సిద్దు హనుమంతరావు, కాట్రు రమేష్, నూతలపాటి శ్రీనివాసరావు, మాదినేని చంద్రమౌళి, వజ్జా బ్రహ్మయ్య, గుంజి ప్రసాద్, శివరామరాజు ఉన్నారు.

వినుకొండలో ఇఫ్తార్ విందు



వినుకొండ: పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని వినుకొండ పట్టణంలోని రస్ హుస్సేన్ పంజా వద్ద ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే, నియోజకవర్గ అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు, యువ నాయకుడు గిరిబాబు పాల్గొన్నారు. మసీదులో ప్రత్యేక ప్రార్థనలు అనంతరం ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు భోజనం వడ్డించారు. అనంతరం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ ముస్లిం పర్వదినమైన రంజాన్ మాసం ఎంతో పవిత్రంగా జరుపుకుంటారన్నారు. ముస్లిం సోదరులు సుఖ సంతోషాలతో పండుగ జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో పలువురు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.